ఎడిషన్ 1

నవంబర్ 2024

# పెకురా నాండ్

## యువత స్వరం



ఈ మాస పత్రికలో :


| | |
|---|---|
| విద్యకు అడ్డంకులు | 02 |
| క్షేత్ర స్థాయి నిజాలు | 04 |
| అడవి ఇచ్చిన బహుమతులు | 05 |
| అడవి కథలు | 07 |
| ఆగదు మా పయనం | 08 |


పోయిన ఏడాది, మేము యూత్ ఎకో-ఫెమినిస్టు కమ్యూనిటీ యాక్షన్ కోర్సు లో పాల్గొన్నాము. దీనివలన, మేము సమాజాన్ని మరియు పర్యావరణాన్ని అర్థం చేసుకునే విధానం మారింది. క్రోసు పూర్తయిన నాలుగు నెలల తర్వాత, మేము క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి అర్థం చేసుకోవడం ద్వారా అక్కడి స్థితిగతులను మార్చే దిశగా గట్టి ప్రయత్నము చేసాము. ఈ ప్రయాణంలోని అనుభవాలను, నేర్చుకున్న కొత్త విషయాలను, ఆలోచనలను ఈ పత్రిక ద్వారా పంచుకోవాలని అనుకుంటున్నాము.

ఈ మొదటి మాస పత్రికలో, మేము తెలంగాణలోని ఆదిలాబాద్ మరియు అమ్రాబాద్ ప్రాంతాలను సందర్శించినప్పటి అనుభవాలను మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాము. చెంచు, గోండు, కోలం, నాయకపోడ్ ఆదివాసీ సంస్కృతిని, ఆచారాలను, వారు ఎదుర్కుంటున్న సవాళ్ళను, మరియు వారి దైనందిన కార్యక్రమాల గురించి వ్యాసాల ద్వారా, కథల ద్వారా మరియు పద్యాల ద్వారా వర్ణిస్తాము.

గ్రామాల్లో నివసిస్తున్న యువతగా, మేము గమనించిన మార్పుల గురించి మరియు చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కమ్యూనిటీ సభ్యులతో చర్చిస్తాము. ఈ మార్పు తీసుకు రావడానికి, మేము ప్రజలందరి సహకారంతో, మహిళల సామాజిక, ఆర్థిక హక్కులను గుర్తిస్తూ, మహిళా సాధికారతను సాధ్యం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తాము. భూమి, నీరు, అడవి లాంటి సహజ వనరులను సంరక్షించదానికి , అభివృద్ధి పరచడానికి కట్టుబడి ఉంటూ విద్య, ఆరోగ్యం, పర్యావరణం మరియు పర్యావరణ హక్కులను కాపాడుకుంటాం. మేము కిచెన్ గార్డెన్ (పెరటి తోట), అటవీ హక్కుల చట్టం పై హక్కులు అవగాహన కల్పించడం, రకరకాల కార్యక్రమాల ద్వారా గ్రామ సభను బలోపేత చేయడం వంటి కార్యక్రమాలను చేస్తాము. మా ఈ ప్రయాత్నాలను మరియు తాజా విశేషాలను ఈ పతిర్క ద్వారా పంచుకునే ప్రయతము చేశాము.



# విద్యకి అడ్డంకులు



## విద్యా హక్కులను అందుకోవడంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చెంచు మహిళలు ఏం అంటున్నారంటే?

మేము హైదరాబాద్ నుండి అమ్రాబాద్ వెళ్తుండగా, చుట్టూ అందమైన కొండలతో అద్భుతమైన డిండి నది అందాలు మమ్మల్ని పరవశింపజేశాయి. ఈ ప్రాంతం అమ్రాబాద్ పులుల సంరక్షణ కేంద్రం లోనిది. ఇక్కడ గిరిజన తెగలు కృష్ణ నది మరియు దట్టమైన అడవితో సామరస్యంగా జీవిస్తున్నారు. చెంచు మరియు లంబాడా తెగలు తరతరాలు గా దట్టమైన అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నివసిస్తూ వస్తున్నారు. అమ్రాబాద్ కు సరిగా 4.5 కిలోమీటర్ల దూరంలో జంగం రెడ్డి పల్లి అనే గ్రామంలో నేను చెంచు సమూహానికి చెందిన మహిళలతో మాట్లాడాను. నేను వారి పిల్లల విద్య గురించి అడిగినప్పుడు, ఒక మహిళా “నాకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. నా పెద్ద కొడుకుకు 17 వంవత్సరాల వయసు కానీ స్కూల్ కి వెళ్లడం లేదు. (కరోనా) మహమ్మారి కంటే ముందు బాగానే చదువుకునే వాడు, స్కూల్ మూత పడిన తర్వాత, సరైన మార్గం చెప్పేవారు లేక గొర్రెల పెంపకం మొదలు పెట్టాడు. నేను చదువుని కొనసాగించమని బ్రతిమిలాడినా కూడా, స్కూల్ కి వెళ్ళడానికి నిరాకరించాడు. నేను కూడా అంతకు మించి ఇబ్బంది పెట్టలేదు; అతను ఇప్పుడు పనే చేసుకుంటున్నాడు.” అని నాతో చెప్పింది. ఇది కేవలం ఈ అబ్బాయి పరిస్థితి కాదు – ఇక్కడ నివసిస్తున్న చాలా మంది చెంచు సమూహానికి చెందిన పిల్లలు ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.



అమ్రాబాద్ ప్రకృతి సౌందర్యం



జిల్లాల బాలికల (ఆశ్రమ ) హై స్కూల్ - జంగంరెడ్డి పల్లి

హై స్కూల్ లోని 6 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడేటప్పుడు, ఎక్కువ మంది విద్యార్థులు ST లంబాడ తెగ నుండి ఉన్నారు,



చెంచు మహిళలు వారి పిల్లలు అనుభవిస్తున్న విద్యా సమస్యల గురించి చర్చిస్తున్నారు.



పిట్లగూడ ప్రాథమిక పాఠశాల

అయితే చెంచు తెగ కు సంబంధిన వారు చాలా తక్కువ ఉన్నారు. నేను విద్యార్థులను, వారి లక్ష్యాల గురించి అడిగినప్పుడు , అందరూ చాలా ఆత్రుతతో సమాధానాలు ఇస్తున్నారు, ఒక్క చెంచు అమ్మాయిలు తప్ప. చెంచు అమ్మాయిలు కాస్త భయపడుతుంది మరియు మాట్లాడడానికి తడపడుతుంది. చెంచు విద్యార్థులు చూడడానికి బలహీనంగా పోషకాహార లోపంతో మరియు ఆత్మ విశ్వాసం లేకుండా ఉన్నారు . ఇవన్నీ వారి చదువుకు అడ్డు పడుతున్నాయి.

జంగంరెడ్డి పల్లి లోని ప్రాథమిక పాఠశాల లో, 1 నుండి 3 వ తరగతి వరకు స్కూల్లో చేరిన వారిలో చెంచు తెగ పిల్లలు కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు. కానీ, ఈ ఇద్దరు పిల్లలు తెలుగు మరియు ఇంగ్లీష్ లో అనర్గళంగా రాయగలగడం మరియు చడవగలగడం విశేషం.

చెంచు తెగ వారు నివసిస్తున్న సార్లపల్లి గ్రామంలో కూడా చాలా విద్యా సమస్యలు ఉన్నాయి. అక్కడ ఉన్న తల్లులు వారి పిల్లలను చదివించడానికి రాత్రియంబవళ్లు పని చేస్తారు. వారు ఇక్కడ స్కూల్ టీచర్లు సరిగ్గా రారు, స్కూల్ లో మరుగుదొడ్డి మరియు నీటి వసతి కూడా లేదు అని నాతో చెప్పారు.

## పిట్ల గూడ గ్రామంలో విద్యా వ్యవస్థలో మార్పు కొరకు గ్రామస్థుల డిమాండ్

మేము ఇటీవల స్కూల్ లో కనీస సౌకర్యాలను అంచనా వేయడానికి ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలంలోని , టక్కుగూడ గ్రామ పంచాయితీలోని పిట్లగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించాము. విద్యా హక్కు చట్టం (RTE) ప్రకారం, పుస్తకాలు, యూనిఫార్ములు, గ్రంథాలయం, మరుగుదొడ్లు మరియు క్రీడలకు పనికొచ్చే సామగ్రి పాఠశాలనే కల్పించాలి. అలాగే, పాఠశాల అభివృద్ధి కమిటీ ఉండాలి. అయితే, మా సందర్శన వాళ్ళ మేము ఈ సౌకర్యాలేవి అమలు కావడం లేదు, అక్కడ స్కూల్ ఉందా లేదా అనుకునే విధంగా ఉందని తెలుసుకున్నాము.

కొత్త మరుగుదొడ్డి కట్టారు, కానీ దానికి తాళం వేసి ఉంది కాబట్టి విద్యార్థులు బయటకు వెళ్ళాల్సిందే. విద్యార్థులు తమకు చదవడానికి రావడం లేదని, టీచర్లు ప్రతీ రోజూ స్కూలుకి రారని మరియు వచ్చినా సరిగా పాఠాలు నేర్పించరని తమ ఇబ్బందులను చెప్పుకున్నారు.

మేము గ్రామస్థులతో ఏర్పరుచుకున్న సమావేశంలో కూడా ఇవే ఆందోళనలు వినిపించాయి. ఇక్కడ టీచర్లు వారి బాధ్యతను మర్చిపోయారు మరియు వారి బాధ్యతల గురించి ప్రశ్నించే వారే లేరు అని వారు అన్నారు . గ్రామంలోని మహిళలు పాఠశాలలో కనీశం సౌకర్యాల లోపం గురించి నొక్కి చెప్పారు. దీని వలన, రాబోయే గ్రామ సభలో గ్రామంలోని విద్యా సమస్యల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

## వజ్జర్ పాఠశాల సందర్శన క్లిష్టమైన సమస్యలను వెలికి తీసింది

మేము ఆదిలాబాద్ జిల్లా, బోత్ మండలంలోని , వజ్జర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తున్న సమయంలో ఆ స్కూల్ దయనీయమైన పరిస్థితిలో ఉంది అనే విషయం స్పష్టం అయింది. గోడల మీద వర్ణమాల అక్షరాలు, చిత్రాలు ఉన్నాయి కానీ గోడలు పగిలి ఉన్నాయి, వర్షం వచినప్పుడు కురుస్తుంది. గోడలకు సిమెంట్ సరిగా వేయలేదు, చార్టులు చిరిగిపోయాయి. స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ లేదు, దీని వలన పక్కనే ఉన్నా రహదారి వళ్ళ విద్యార్థులను ప్రమాదంలో పడవేస్తుంది. మరుగుదొడ్లు లేకపోవడం వలన, విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్ళవలసి వస్తుంది.

అంతే కాకుండా, వంట చేయడానికి ప్రత్యేకమైన స్థలం లేదు; వంట మనిషిగా నియమించబడ్డ మహిళ ఇంట్లోనే వంటలు చేస్తున్నారు. పిల్లలకు అక్కడే అన్నం మరియు పులుసు వడ్డిస్తారు లేదా అప్పుడప్పుడు స్కూల్ దగ్గర వడ్డిస్తారు. 1 నుండి 3 వ తరగతి వరకు 23 మంది విద్యార్థులు ఉన్నారు, వారందరికీ ఒకే తరగతి గది ఉంది.

మేము పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం




స్కూల్ నిర్వహించడానికి కేవలం ఒకే టీచర్ ఉండడం వలన వారే విద్యకు సంబంధిచిన అన్ని విషయాలకు బాధ్యత వహిస్తున్నారు. వనరులు లేకపోవడం వలన పిల్లలకు ఇవ్వవలసిన విద్యా ప్రామాణాలు తగ్గిపోయాయి. మేము సందర్శించిన సమయంలో, స్కూల్ మొదలై రెండు నెలలు గడుస్తున్నా, పిల్లలు పుస్తాకాలు మరియు యూనిఫార్ములు అందుకోలేదు. దీని వలన, చాలా మంది విద్యార్థులు పాత దుస్తులు ధరించారు. కొంత మంది చదువులో చురుగ్గా ఉన్నా, వనరులు లేకపోవడం అనేది వారి విద్యకు పెద్ద అడ్డంకిగా తయారైంది.

టీచర్లు వారానికి మూడు రోజులు స్కూలులో హాజరు అవుతారు. చాలా వరకు పిల్ల తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తారు కాబట్టి, పిల్లల హోం వర్క్ .మరియు స్కూల్లో పిల్లలు చేసే కార్యక్రమాలను పర్యవేక్షించలేక పోతున్నారు. తల్లిదండ్రులతో చర్చించిన తర్వాత, పిల్లలకు పెద్ద కలలున్నా కూడా, ఆ ఆశలన్నీ ప్రమాదంలో పడుతున్నాయి. విద్యా హక్కు చట్టం ఆదేశించిన కనీస సౌకర్యాలు లేకపోవడం వలన, పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో ఉంది.



## క్షేత్ర స్థాయి నిజాలు



### రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్న టోకెన్ మోవాడ్ఆ

సిఫాబాద్ జిల్లా, కేరమెరి మండలంలోని , బాబే జారి గ్రామ పంచాయితీలోని చిన్న టోకెన్ మొవ్వాడ్ గ్రామ ప్రజలు సరైన రోడ్డు లేకపోవడం వలన పెనుగులాడుతున్నారు. ఈ గ్రామం నుండి కేరమేరి మండల కేంద్రానికి వెళ్ళడానికి ఒకే మార్గం ఉంది, దాని మీద తార్(డాంబర్) రోడ్డు వేయలేదు. ఈ రోడ్డు మీదుగా ఒక నదీ ప్రవాహం వెళుతుంది కానీ ఈ నది ని సురక్షితంగా దాటడానికి బ్రిడ్జి నిర్మించలేదు. వర్షా కాలంలో, రోడ్డు జారుతుంది మరియు ప్రమాదభరితంగా మారుతుంది, దీనివల్ల ప్రత్యేకించి పిల్లలకు స్కూల్ కి వెళ్ళడానికి అడ్డంకిగా మారింది. దీనికి ఫలితంగా, ఈ గ్రామంలోని చాలా మంది పిల్లలు వారి విద్యా హక్కుని కోల్పోతున్నారు. వర్షాలు తీవ్రమైనప్పుడు, నదులు ఉప్పొంగుతాయి, అది పరిస్థితులను మరింత ప్రమాదకరంగా చేస్తుంది.

చిన్నా టోకెన్ మొవ్వాడ్ కి వెళ్లే దారి



ముసలి వారు మరియు గర్భిణీ స్త్రీలు వైద్య సహాయం పొందడం కోసం అపారమైన ఇబ్బందులు ఎదుర్కొంటారు. అప్పుడప్పుడు అధికారులు ఈ సమూహాల కష్టాలను అంచనా వేయడానికి వస్తారు మరియు డిమాండ్లను రాసుకుంటారు కానీ ఎలాంటి సమర్థవంతమైన పరిష్కారం ఇవ్వలేదు. ఇది ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు లేని గ్రామంగా మిగిలిపోయింది, దీనివలన అలాగే పక్క గ్రామాలలో అన్ని వసతులు ఉండడం చూసి గ్రామస్థులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు.

రోడ్డు విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారని ప్రశ్నించారు. గ్రామస్థులు ప్రజల నుండే డబ్బుని సమీకరించుకుని రోడ్డు మరమ్మతు చేపిద్దామని ప్రయత్నాలు చేయగా అటవీ శాఖ వారు అడ్డుకున్నారు. పలువురు వైద్య అత్యవసర సమయాల్లో రోడ్డు సరిగా లేకపోవడం వలన ప్రాణాలు కోల్పోవడం విషాదకరం.

గ్రామస్థులు స్థానిక రాజకీయ నాయకులని, వారు కేవలం ఎలక్షన్ల సమయంలోనే కనిపిస్తారని మరియు రోడ్డు విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారని ప్రశ్నించారు. గ్రామస్థులు ప్రజల నుండే డబ్బుని సమీకరించుకుని రోడ్డు మరమ్మతు చేపిద్దామని ప్రయత్నాలు చేయగా అటవీ శాఖ వారు అడ్డుకున్నారు. పలువురు వైద్య అత్యవసర సమయాల్లో రోడ్డు సరిగా లేకపోవడం వలన ప్రాణాలు కోల్పోవడం విషాదకరం.

## సమస్యల్లో బతుకుతున్న సిరికొండ రైతులు - దరికి చేరని ప్రభుత్వ పథకాలు

రైతువేదిక సిరికొండ నుంచి 1 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ జనాలు వర్షాకాలంలో పెసర్లు, మినుములు, కందులు, మొక్కజొన్న, పత్తి పంటలు పండిస్తారు. ఎక్కువ వర్షం పడడంతో, పంట నష్టపోయారు దానికి, నష్ట పరిహారం కోసం దానికి కావాల్సిన డాక్యుమెంట్స్ కావాలి.

అలాగే, రైతు భీమ కోసం అప్లయ్ చేస్తున్నారు, రైతు ఈ నష్టాలను భరించలేక చనిపోతే వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ కోసం కూడా దరఖాస్తు పెడుతున్నారు, ఈ బీమా కోసం కావలసిన సపోర్టింగ్ డాకుమెంట్స్ కాపీ తీసుకోవడం కోసం తిప్పలు పడుతున్నది మనం రైతు వేదికల్లో చూడవచ్చు. దీనితో పాటు రైతు వేదిక దూరం ఉండటం వల్ల జనాలు చాలా ఇబ్బంది ఎదుర్కుంటూన్నారు. సమయానికి ఆటోలు కూడా దొరకవు కానీ వారి సమస్య కాబట్టి వెళ్ళవలసి వస్తుంది. బైక్ లు ఉన్న వారు బైక్ లో వెళ్తుంటారు, కానీ బైక్ లేనివారు మరియు ఒంటరి మహిళలు వెళ్లాలంటే ఆటోలు కూడా ఉండవు, కాబట్టి ఎండ ఉన్నా, వర్షం వస్తున్నా నడుచుకుంటూ వెళ్ళవలసివస్తుంది.

అక్కడ వెళ్ళిన తర్వాత కూడా వారికి ఏమైనా డాక్యుమెంట్స్ లేకపోతే సిరికొండ వరకు నడుచుకుంటూ వెళ్లి తీసుకొని వచ్చేలోపు సమయం అయిపోతుంది కాబట్టి సాయంత్రం అయితే ఒక్కొక్కసారి అధికారులు ఇంటికి వెళ్ళిపోతారు, ఆ రోజు ఆ పని కూడా కాదు అయితే వేరే రోజు రావాలి, రైతులు పొలం పని వదులుకొని కొన్ని రోజులవరకు ఈ పనిమీదే తిరగాల్సి వస్తుంది. రైతు వేదిక అందించే సేవలను పొందడానికి జనాలు అష్టకష్టాలు ఎదురిస్తూ వేదిక మెట్లవరకే వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి? దీనికి భాద్యత ఎవరిది? మనదా!?ప్రభుత్వానిదా!? ఈ సమస్యకి అసలు పరిష్కారం ఉందా?



# అడవి ఇచ్చిన బహుమతులు



## గోండ్ తెగకు దొరకని ఇప్ప పువ్వు - తగ్గుముఖంలో దాని సాంస్కృతిక ప్రాధాన్యత

మధ్య ప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్గఢ్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో పలువురు గిరిజన తెగలు దీనిని వేరు వేరు పేర్లతో పిలుస్తారు. ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ మండలంలో నాగ గూడ అనే గ్రామంలో గోండ్ తెగ వారు నివసిస్తున్నారు. ఈ పువ్వు ఎంతో ప్రాముఖ్యమైనది - వారు ఇప్ప పువ్వు సేకరించడానికి ముందు ఇరుగు పొరుగు గ్రామాల అనుమతి తీసుకున్న తర్వాతనే అడవిలోకి వెళ్తారు.

ఈ సమూహం వారు తాజా మరియు ఎండిన పువ్వులను రెండింటినీ సేకరిస్తారు. వాటి అనేక ఉపయోగాల వలన వాటిని వీరు గౌరవిస్తారు. ఇప్ప పువ్వును పండుగల సమయంలో దేవుళ్లకు అర్పించడానికి, సంప్రదాయ వంటకాల్లో, మరియు నొప్పి నయం చేయడానికి మరియు కీళ్లపోటు వంటి ఆరోగ్య సమస్యలకు సహజ చికిత్సగా ఉపయోగిస్తారు. కొన్ని సార్లు, ఈ పువ్వును కాల్చి చిన్న బంతులుగా చేస్తారు, లేదా 'పుంతి' మొక్క



ఇప్ప పువ్వు వాడకాన్ని వివరిస్తున్న పురుషుడు

అప్పగడ్డను తినడానికి బోలెడు మార్గాలున్నాయి. వాటిలో ఔషధ గుణాలు ఉండడంతో ముఖ్యంగా మహిళకు ప్రసవానంతరం వచ్చే శరీరనొప్పి మరియు అలసట తీరడానికి ఈ అప్పగడ్డలని సేవిస్తారు. ఈ గడ్డలు కొంచెం చేదు ఉంటుంది దానివలన మనం దీన్ని రెండు విధాలుగా ఉపయోగించవచ్చు. మొదటిది అగ్గివున్న బూడిదలో మంచిగా కాల్చి, తర్వాత నీటితో కడిగి తినవచ్చు లేదా నీళ్లల్లో ఉడికించి, తొక్కతీసి తినవచ్చు మరియు కూర గా వండుకోవచ్చు. దీన్ని తీసుకోవడం వలన ఒళ్ళునొప్పులు పోయి దేహం పునరుజ్జీవనం పొందుతుంది. అంతే కాకుండా దేహం ధృడంగా కూడా ఉండడానికి సహకరిస్తుంది. కావున గ్రామస్తులు అందులోనూ వయసైనవాళ్లు అప్పహడ్డలను ఇష్టంగా తింటారు. పూర్వకాలంలో అడవిలో కట్టెలతో పాటు అప్పగడ్డలను కూడా అడవి నుండి సేకరించేవాళ్ళు, కానీ పరిస్థితులు ఇప్పుడు అలా లేవు, అప్పగడ్డలు తీసుకు రావడానికి 3 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళాలి, ముందులాగ అడవికి ప్రవేశించి మనకి కావలసిన వనరులను తీస్కొని రాడానికి అనుమతి లేదు.

ఇందువలన జనాలు అప్పగడ్డలు మన ఆరోగ్యానికి అవసరమైనా ఉపయోగించడం ఆపేశారు. ఇదీ ఇలానే కొనసాగితే ముందుతారానికి ఈ సహజ వనరుల అవగాహన లేక మక్కువ తగ్గిపోతుంది అని చెబుతూ అమ్మమ్మ విషాదించింది.

యొక్క విత్తనాలతో కలిపి తాగుతారు. అయితే, వారు ఈ పువ్వులను ఇంతకు ముందు సేకరించనంతగా ఇప్పుడు సేకరించలేకపోతున్నారు.

అడవులు క్షీణించడానికి అనేక కారకాలు ఉన్నాయి. అడవుల చుట్టుపక్కల జనాభా పెరుగుతూ ఉండటంతో, అనేక మంది వ్యవసాయం చేయడం మరియు వ్యవసాయ కార్మికులుగా పనిచేయడం లాంటి పనులు మొదలు పెట్టవలసి వచ్చింది. అంతేకాక, కఠినమైన ఆంక్షల వలన తరతరాలుగా అడవిపై ఆధారపడిన గిరిజన సముదాయాలను అడవిలోకి ప్రవేశాన్ని లేకుండా పరిమితం చేస్తున్నాయి.

ఫలితంగా, గ్రామస్తులు ఇప్ప పువ్వు సేకరించడానికి అడవికి చేరుకోవడానికి ఇప్పుడు 3-4 కిలోమీటర్ల దూరం నడవవలసి వస్తుంది, మరియు అడవి చివరకు చేరుకోవడం కష్టసాధ్యమవుతోంది. ఇప్ప పువ్వు సేకరణ చాలా తగ్గిపోయింది. ఈ పువ్వు, గిరిజన సంప్రదాయానికి ముఖ్యం అయిన చిహ్నం, అటవీ ప్రవేశం ఇలాగే తగ్గుతుంటే, దీని యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యత గిరిజన సమూహం నుండి కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది.

## అప్పగడ్డ - అడవి ఇచ్చిన చేదు కానుక

మేము సంతోషంగా మరియు గట్టిగా ఎక్కువ రోజులు జీవిస్తునందుకు కారణం ఈ అప్ప గడ్డలే అని అదిలాబాద్ జిల్లా, గాడిగూడ మండల కొత్తపల్లి గ్రామానికి చెందిన 75 వయసైన, అమ్మమ్మ నవ్వుతూ చెప్పిన మాటలివి. భూమి లోపల ఉండే ఈ గడ్డలను తవ్వి తీసి ఉపయోగిస్తాం, ఈ గడ్డలో మంచి మందు లక్షణాలు ఉంటాయి. ఆదివాసీ తెగల దృఢమైన ఆరోగ్యానికి దీనినే కారణంగా చెబుతారు.



అప్పగడ్డ



# అడవి కథలు



నేను అడవిలో నా అనుభవాలను గురించి ఆలోచిద్దామని కూర్చున్నప్పుడు, వాటిని కథల రూపంలోకి మార్చడానికి కొన్ని నెలలు పట్టిందని నాకు అర్థం అయింది. నాలుగు నెలల తర్వాత, నా కథనానికి ఒక రూపం ఇవ్వాడానికి ఒక ప్రయత్నం చేసాను, వీటిని రాయడం ఇక నుండి భయం ఉండదు. నేను చెప్పదలుచుకున్న కథలలో, అడవి యొక్క అందాలు, అక్కడే నివసించే ప్రజల దైనందిన జీవితాలు, ఆ నేలతో వారికి ఉండే బంధం మరియు ప్రజలకు మరియు అడవి జంతువులకు మధ్య సహజీవనం. ఈ కథలలో ప్రజల మరియు అడవి జీవుల ఆనందాలను, కష్టాలను, మరియు బాధలు ఉంటాయి. అమ్రాబాద్ మరియు అదిలాబాద్ అడవుల సారానికి ఒక రూపం ఇవ్వాలన్న నా ప్రయత్నమే ఈ కథ.





## రంగులను మోసికొచ్చింది

నలుపు , తెలుపు మరియు ఎరుపు రంగులను మోసిన మహిళా అటవిలో ఉన్న జనాల మద్య తన బతుకు కట్టుకోడానికి ఉత్సాహంగా ఉంది, జనాలకు ఆవిడంటే అతిప్రేమ. జాతి, ధర్మం, సముదాయ, ఎక్కువ తక్కువ, వర్ణ భేదం లేకుండా అందరినీ సమానంగా చూసే చూపు ఆవిడది. ఆవిడకు ప్రకృతిలో భాగంగా బతికి చచ్చే ఆశ ఆవిడది. బతికే కొన్ని రోజులైనా అటవీ మూల మూలలో తిరిగి వచ్చే బలం ఉన్నావిడ. ఈవిడని వెతకుతూ పిల్లలు ఆడే ఏటా ఒకటా! రెండా! ఈవిడని ఒక్కసారి మీ అందరికీ పరిచయం చేయాలనుకుంటున్న. ఎవరని గుర్తుపట్టారా! ఆవిడేనండి మన "సీతాకోక చిలుక ".

అమ్రాబాద్లోని దట్టమైన అటవీలో ఈవిడ ఎక్కడో దూరం నుంచి ఎగిరి, ఆదివాసీ పిల్లలను చూసి, ఆ పిల్లలు ప్రకృతిలో ఆడుకోవడం చూసి, పచ్చగా ఉన్న మొక్కలు మరియు చెట్ల నుండి దొరికే పండ్లను మరియు చుట్టు దొరికే మందుమొక్కలను ఏరుకొని చిన్నగా ఒక మూత కట్టి, జలపాతం నీళ్ళల్లో ఎగురుతూ, పాటలను పాడుతుండగా, సీతాకోక పిల్లలను చూసి, వాళ్ళు చేసే తమాషాలను అనుభవిస్తూ మురిసింది. అంతలో పిల్లలు ఆవిడను చూసి ఉత్సాహంతో కేకలేసి పిలిచారు " ఓ సీతాకోక రా మనం ఆడుకుందాం" అనీ.

సీతాకోక సంతోషంగా పిల్లల మద్యలో ఎగురుతూ, పిల్లలకి తను చూసిన పువ్వుల గురించి, వాటి రంగులను వర్ణిస్తూ, వాటి వాసన మరియు రుచుల గురించి చెబుతూ ఆడవి చుట్టూ దొరికె రక రకాల పువ్వుల పేర్లు చెబుతూ, దొరికే కాలం వివరిస్తూ తన జీవించే తీరు చెప్పసాగింది, దానితో పాటు పువ్వునుండి మకరందాన్ని సేవించడం నేర్పించింది. పిల్లలు ఈవిడ ప్రకృతిలో జీవించే తీరుని అర్థం చేసుకున్నారు మరియు "ఆకారంలో చిన్నగా ఉన్నా ప్రకృతిలో భాగంగా జీవించడం ఎంత మనోహరం! అని పలకరించారు. అక్కడినుండి సీతాకోక ఎలా ఎగురుద్దో ఎలా పిల్లలు ప్రకృతిలో ఆడుతూ, పడుతూ, ఆనందంగా అడవిలో బ్రతికే జీవితాన్నీ అనుభవిస్తూ పెరగసాగారు.

కొండలకు మరియు అడవులకు,
రక్షకులు మేమే.
జల్, జంగిల్, జమీన్ (నీరు, అడవి, నేల) మనవే
గొంతెత్తి చెపుదాం, మేమే ఆదివాసీలం! జై ఆదివాసీ! జై జై ఆదివాసీ!



# లయలో తట్టుకోగల సామర్థ్యం



## మనం కలలు కనడానికి ధైర్యం చేయాలి

మనం కలలు కనడానికి ధైర్యం చేయాలి,
మనం చేయకపోతే,
మన ప్రజలు కులం అనే విషంలో మునిగిపోతారు,
మత కలహాలకు పెట్రేగుతున్న తరుణంలో,
జనాలు ఒకరినొకరు చంపుకోవడానికి లైన్లు
కడుతున్నప్పుడు,
నా ప్రజలారా, మనం అప్రమత్తంగా ఉండాలి.

మనం కలలు కనడానికి ధైర్యం చేయాలి,
ఇది గుణపాఠం చెప్పవలసిన సమయం,
ఆ మగవారు,
రక్షణ పేరుతో,
బాలాత్కరించి, మాన భంగం చేసి,
సమాజ శ్రేయస్సు కోసం ఆలోచించే ప్రజలారా, మనం
అప్రమత్తంగా ఉండాలి.

మనం కలలు కనడానికి ధైర్యం చేయాలి,
లేదంటే నిరుద్యోగులకు,
అన్యాయం జరుగుతుంది,వాళ్ళ వ్యాపారాల్లో
మనలని మోసం చేస్తున్నారు,
నా తరం ప్రజలారా,
మనం అప్రమత్తంగా ఉండాలి.

## ఆడవారిగా జన్మించడం తప్పా?

ఆమె చీకటి గదిలో ఏడ్చింది

వెక్కిళ్లు వస్తుండగా, కన్నీళ్లు నిశ్శబ్దంగా
జారుతున్నాయి
ఆడవారిగా జన్మించడం తప్పా?

కామ రాక్షసుడు ఆమె నొప్పిని
పట్టించుకోలేదు
వాడి నవ్వు ఆమె అస్తిత్వాన్నే ప్రశ్నించింది
ఆడవారిగా జన్మించడం తప్పా?

సమాజం చూసింది,
చెవిటి చెవుల మీద పడిన ఆమె ఏడుపు
ఎవరికీ వినబడలేదు,
ఆడవారిగా జన్మించడం తప్పా?

తెలియదా వాడికి, తల్లి ప్రేమ,
చెల్లి బంధం.
ఆడవారిగా జన్మించడం తప్పా?

సిగ్గు, సిగ్గు ఓ రాక్షసుడా!
ఆమె నిలబడాలి, ఆమెకు న్యాయం
జరగాలి.

---


**మాస పత్రికను రాసినవారు:**

లలిత | హులుగప్ప జి.సి.
ఎన్. మహారాజ | ఎన్. సంతోష


DHAATRI
A Resource Centre for
Women and Children

www. dhaatri.org

ఈ మాసపత్రికను కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లా కి సంబంధించిన యువత రచించారు. దీనిని వారు మొదటగా వారి మాతృ భాష ఐన కన్నడలో రాయగా, పలువురు అనువాదకుల ద్వారా ఇది ఇతర భాషలకు అనువదించబడింది. ఈ పత్రిక యొక్క రాబోవు సంకలనాల కోసం, క్షేత్ర స్థాయిలోని యువత నుండి, సామాజిక, పర్యావరణ సమస్యల మీద పని చేస్తున్న వారి నుండి కథలను, సమాచారాన్ని మాతో పంచుకోవాలని ఆహ్వానిస్తున్నాము. మీ ఫోటోలు మరియు కథలను ఏ భారతీయ భాషలోనైనా పంపించవచ్చు.

దయచేసి మాకు సమాచారం అందించడానికి **news@dhaatri.org.** ఇ -మెయిల్ కి రాయండి, లేదా **40 29552404** - ఈ నెంబర్ కు సంప్రదించండి.